[కథానిక]

# గమ్యం చేరిన మనసులు

—నెల్లుట్ల శేషగిరిరావు

తాను వ్రాసిన ఉత్తరాన్ని మళ్ళీ వో సారి మొదటి నుంచీ చివర వరకు చదివిన రాధ వో వేడి నిట్టూర్పు విడుస్తూ ఆ ఉత్తరాన్ని ఎదురుగా వున్న టేబులు మీద పెట్టి— తలను రెండు చేతులతో పట్టుకుని, భారంగా కనురెప్పలు మూసి ఏదో దీర్ఘంగా ఆలోచిస్తూ— అలసటగా, నిస్పృహతో కుర్చీలో వెనక్కు వాలింది.

తలుపులు బహాటున మూసిన శబ్దం వినిపించగానే— తృళ్ళిపడ్తూ వెంటనే తలను వెనక్కు తిప్పి చూసింది. అంతే విభ్రాంతురాలవుతూ, ఆందోళనగా కుర్చీలో నుంచి తొట్రుపాటుతో లేచి నిల్చుంది రాధ.

అతని పాలకం గమనించిన ఆమె భయంతో వణికిపోయింది.

అతడు ఆమె వైపు తీక్షణంగా చూస్తూ మూసిన తలుపులకు గొళ్ళెం పెట్టి— నెమ్మదిగా ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తూ ఆమెను సమీపించ సాగాడు.

అతను తన వైపు రావటంతో— బెదిరిపోతూ వొక్కొక్క అడుగు వనక్కు వేస్తూ వెనకకు నడిచింది రాధ. కాని ఆమె అలా ఎక్కువదూరం వెళ్ళలేక పోయింది. ఆమె వెన్నుకు గోడ తగలటంతో ఆమె ఆగిపోవలసివచ్చింది. చేసేది లేక గోడనానుకొని అతనివైపు భయంగాదీనంగా చూస్తుండి పోయింది.

అతడు ఆమెకు రెండు గజాలు వచ్చి ఆగిపోయాడు. ఆమె కళ్ళల్లోకి సూటిగా చూసాడు. ఆ చూపులకు తట్టుకోలేక తల వంచుకొంది రాధ.

టక్......టక్...... మంటు వేగంగా కొట్టుకునే ఆమెగుండె చప్పుడు ఆమె చెవులకు సోకింది. ఆమె వెంటనే అదిరే గుండె మీద కుడిచేయి వేసుకుని 'వీరు తన గదిలోకి ఎందుకు వచ్చినట్లు అమ్మా నాన్న గుడి కెళ్ళారు: ఇందుకేనేమో పూర్నించి వచ్చింది మొదలు ఈ అదను కోసం కాచుకూర్చున్నారు. అయినా తనతో ఏలా మాట్లాడుతారో? అనుకొంటు పరి పరి విధాల ఆలోచిస్తూ వుండి పోయింది రాధ.

ఏమిటది? తనను చూసిఈమెఇలా భయపడ్తూంటేమిటి? తాను ఈవిధంగా చేయటం తప్పా? కాని ఎన్నాళ్ళిలా? ఈ అదను కోసమే తాను వచ్చింది మొదలు ఎదురు చూశాడు. ఇప్పడు వీలు చిక్కింది. ఇవాళటితో తాడో పేడో తేల్చాల్సిందే! అసలు కారణమేమిటో తెల్సుకోవాలి ఇక ఈ అమూల్యమైన కాలాన్ని మాత్రం వృథా చేయకూడదు అని మనసులో గట్టిగా తలచుకొని— మెల్లిగా దగ్గాడు అతడు.

దానికి ఆమె ఉలిక్కి పడి ఇంకా గోడకు బల్లిలా కరచుకొని— భయంగా అతని వేపు చూపులు తిప్పింది రాధ.

మన వివాహమై ఎన్నాళ్లయింది? అని ఖంగున మ్రోగింది అతని కంఠం. కాని— ఆమె నుంచి ఎలాంటి జవాబు రాలేదు.

సరే! వివాహమైంది మొదలు నాతో వొక్క రోజైనా కలిసి ఉన్నావా

వేదన పూరితమైన గొంతుతో అడిగాడు.

అది విని సిగ్గుతో తల వొంచుకుంది రాధ.

ఏంటిది రాధ! ఎన్నాళ్లని మనం దూరం దూరంగా వుండాలి? అయినా ఎందు కిదంత? మీ వాళ్ళు మన వివాహం కాగానే నిన్ను నాతో పంపలేదు. ఎందుకో నీకుజ్ఞాపక ముందను కుంటా అప్పుడు నువ్వు దూరము ఉన్నావని మీ అమ్మా నాన్నా అన్నారు. మరో ఆరు నెలలకి నే వస్తే నువ్వు స్నేహితుల బలవంతం మూలాన్న పిక్నిక్ వెళ్ళావని తెల్సింది మరోసారి నేను వచ్చినప్పుడు— నీకు జ్వరం వచ్చిందన్నారు. వివాహమై రెండేళ్ళు గడుస్తున్నా నువ్వు వొక్కసారి కూడా నా వద్దకు రాలేదు. కనీసం, ఒక్కసారంటే ఒక్కసారికూడా మనం మాట్లాడుకోలేదు.

అయినా రాధ! నీకు అత్త మామ అడపడుచులు అంటూ ఏ విధమైన పోరు లేదు, నేను ఒక్కడినే! నాకు

(తరువాయి 19వ పుట)

# గమ్యం చేరిన మనసులు

[14వ పుట నుండి]

వచ్చే జీతంతో మనం రాజాలా బ్రతకొచ్చు.

లేకపోతే, రాధ నేనంటే నీ కిష్టం లేదా? చెప్పు రాధ ప్లీజ్ చెప్పు.

బాధగా అడిగాడు.

వెంటనే, చివాలున తలెత్తి అతని మొహంలోకి పరిశీలనగా చూసి, ఇష్టమే! అన్నట్టు తలూపింది.

అయితే ఇంకేం? అయినా రాధ నీ మనసులో ఏదో అనుమానం ఇంకా ఉన్నట్టుగా వుంది. నీ మూగ వేదన ఏమిటో నా కంతు పట్టటం లేదు. సరే ఈ రోజు వెళ్ళిపోదాం వస్తావా? అంటూ ఆత్రంగా అడగాడు.

ఆమె అతని కళ్ళల్లోకి గుచ్చిగుచ్చి చూసింది ఆ కళ్ళలో తనపైన ఆప్యాయత. ప్రేమ స్పష్టంగా అగుపించాయి వెంటనే ఆమె కళ్ళలో నీళ్ళు సుడులు తిరిగాయి. మొహానికి చేతులు అడ్డం పెట్టుకని సన్నగా ఏడుస్తూ వుండిపోయింది రాధ

అది చూసి అతడు ఆందోళనపడ్తూ ఏంటి రాధ! ఏమైందిపుడు? లాలనగా అంటూ, రాధకు దగ్గరగా వెళ్ళి ఆమె బుజాలు పట్టుకుని కుదిపాడు.

దుఃఖాన్ని అపుకుంటూ- మొహం నుంచి చేతులు తీసివేసికొంటూ, అతని వేపు చూసింది క్షణం సేపు ఇద్దరి చూపులు కలిశాయి. రాధ వెంటనే అతని చేతుల లోంచి తప్పించుకొని, టేబులు వద్ద కెళ్ళి, తాను అంతకు ముందు వ్రాసిన ఉత్తరాన్ని తీసి అతనికి ఇచ్చింది. ఏమిటిది? ఆశ్చర్యంగా అడుగుతూనే ఆ ఉత్తరం మనసులో చదువుకోసాగాడు.

అందులో —

ప్రియమైన శ్రీవారికి,

మీకు ఉత్తరం వ్రాస్తుంటే నా చేతులు వణుకు తున్నాయి. కానీతప్పదు.

మన వివాహమై రెండు సంవత్సరాలు కావొస్తున్నా మీ వద్దకు నేను రాలేక పోయా కనీసం మనం వొక్కసార కూడా మాట్లాడుకోలేక పోయాము. అదే పెద్ద అగాధంలా మనమధ్య నిలచింది.

నన్ను తీసు కెళ్ళడానికి వస్తున్నానని మీరు ఉత్తరం వ్రాసి తెలిపినప్పుడల్లా అమ్మ భయపడి నన్ను పిన్ని వద్దకో మామయ్య వద్దకో పంపేది. మీరొచ్చిన తర్వాత నేను స్నేహితురాళ్ళతో పిక్నిక్ పోయనని మీతో అమ్మ అబద్ధం చెప్పేది. అది మీరు నమ్మి మళ్ళీ పట్నం పోయేవారు

కాని- ఈ మారు మీరు వచ్చినప్పుడు అమ్మ మోసం గ్రహించారు లాగుంది. మీరన్న రోజు కంటే, మూడు రోజుల ముందే ఇక్కడికి వచ్చారు.

అమ్మ ఈ మారు కూడా ఏ వూరికయినా వెళ్ళ మంది నాన్న గారు మాత్రం అల్లునికి ఇప్పుడైనా నిజం చెప్పి, మన బిడ్డను ఏలుకోమని ప్రార్థన చేద్దాం! అన్నారు అమ్మ అందుకు భయపడి నన్ను వూరెళ్ళమని శాసించింది. ఇక అందుకు నేను వినక అమ్మకు ఎదురుతిరిగి ఇక్కడే ఉన్నాను

మీకు యిక నిజం చెప్పాలని నిర్ణయించుకున్నా!

నాన్నగారు నాకు అక్షరాలు వచ్చేట్లు చేశారు. అంటే నేను గుర్తుపట్టి వ్రాయగలను.

నాకు పెళ్ళీడు రాగానే నాన్నగారు చాల సంబంధాలు వెతికారు నన్ను గురించి విన్న వారెవ్వరు నన్ను యిష్ట పడలేదు.

ఓ స్నేహితునిద్వారా మీ సంగతి తెల్సుకున్న నాన్నగారు. మీవద్దకొచ్చి నా ఫోటో మీకు చూపించగానే మీరు నా అందాన్ని చూసి మెచ్చుకుని వేరే వివరాలు ఎక్కువగా అడిగి తెలుసుకోకుండా, తొందరగా వివాహం జరిగిపోవాలని అన్నారట!

మంగళసూత్రం నా మెళ్లో మీరు కట్టారు. కాని-మన పెండ్లి మాత్రం ఎక్కువ లాంఛనాలతో జరుగలేదు. అందుక్కారణం మావాళ్ళు, నేను దూరము వున్నానని అబద్ధంచెప్పడమే!

ఇక నాగురించి మీముందు నిజం వుంచదలచా! నేను మూగదానిని!

అందుకే మీకు ఉత్తరం వ్రాయాలనుకున్నా ఇక మీరు వేరే అందమైన అమ్మాయిని, ఆమెగురించిపూర్తి వివరాలు తెలుసుకుని ఆమెను వివాహం చేసుకోండి ఇప్పటిలాగా మోసపడకండి. నాకు వెంటనే విడాకులు ఇచ్చేయండి

మంచి మనసు గలవారేగాక, సంఘంలో మర్యాద, ఉన్నతస్థానం గల మీకు నేను తగను.

నా మట్టిబుఱ్ఱకు ఇన్నాళ్ళ నుంచి తట్టని ఆలోచన ఈనాటితో కలిగి, ఇన్నాళ్ళ నామూగవేదన ఈనాటితో పరిష్కారమయినందుకు సంతోషిస్తూ.

మీ క్షేమం సుఖం కోరే

రాధ

ఉత్తరం సాంతం చదివి ఆలోచనలో పడిపోయాడు అతడు.

అతడి గంభీర వదనాన్ని బిక్కు బిక్కుగా చూస్తూ వుండిపోయింది రాధ

(తరువాయి 22వ పేజీలో)

## IN THE COURT OF THE SUBORDINATE JUDGE OF ADONI

O. S. 44 of 71 ... E. P. 18 of '2

Between:-

B. Thimmaiah ... Decree Holder

And

Kande Venkaiah Setty Judgment debter

### PUBLIC NOTICE OF COURT AUCTION

The Public is informed that the schedule mentioned undivided half share of the jndgment debtor house will be sold in court auction on 20-6-1973 at 11 a. m. in court premises. The inter ding bidders may participate Necessary particulars can be obtained from court or from Deeree Holder's advocate.

### SCHEDULE

House facing East is situated within Puchakayalamada Village Panchayat limits bearing Door No 88 in Ward No. 2 in the Registration district of Kurnool and within the Sub Registration district of Pathikonda and bounded as follows:-

East: Public Rastha;

West: Gorrela Vannurappa open site Doddi;

North: Rastha;

South: House of Puchakayala Venkata Reddy.

Mea urements:

East to West : 16 yards; i. e. 14 6304 meatres;

North to South : 8 yards; i. e. 7 3152 meatres.

Note - Undivided half share of the Judgment bebtor in the schedule house.

Decree Holder's value : Rs. 9000/- being approximate value of undivided half share.

Judgment debtor's value not given.

D L. Gangadhara Chetty
Advocate for D-Hr

## గమ్యంచేరిన మనసులు

[14వ పుట నుండి]

కొన్ని క్షణాలకు అతని మోము సంతోషంతో విప్పారింది. అతడు రాధ వద్దకొచ్చి ఆమె చేతులు పట్టుకుని

'రాధ! నా చిన్నప్పుడే అమ్మా నాన్నగారు చనిపోయారు ఇప్పటి వరకు నా అనేవారు నాకెవ్వరూ లేరు. నేను ఎవరి అనురాగం ప్రేమ చవి చూడలేదు. కాని రాధ! నీలో నాపై భక్తి, ప్రేమ అనురాగం ఉన్నాయి, అవే నాకు కావాలి నీ అనురాగంలో ప్రేమలో నేను తేలిపోగలను నన్ను ప్రేమించే వారే నాకు కావా నీ ప్రేమలో లాలనలో నేను అన్ని మర్చిపోతా!

నలుగురు ఏమన్నా సరే నిన్ను మాత్రం నే విడిచిపెట్టను నువ్వింకేం ఆడ్డు చెప్పక.

ఉద్వేగంతో అంటూ ఆమె తలను తన హృదయంలోకి ప్రేమగా తీసుకున్నాడు.

ఈ హఠాత్పరిణామానికి ఆశ్చర్యపోతూ.. అతన్ని లతనా పెనవేసుకుంది రాధ ★

గృహవాస్తు
ఉచితసలహాలు పొందండిసను
స్త గృహవాస్తుదోషములకు
ఈక్రిందివారిని సంప్రదించండి
కా॥ సుబ్రమణ్యము
చుక్కాని సంపాదకులు,
Phone: 43173.